క్లుప్తంగా

భానుడి భగభగలు



నిర్మానుష్యంగా మారిన రాంబిల్లిలో జంక్షన్

రాంబిల్లి: దంచికొడుతున్న ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. శుక్రవారం వడగాడ్పులు వీయడంతో వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు దుకాణాలు మూతబడ్డాయి. రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

జోరుగా రీ సర్వే పనులు



సోమలింగపాలెం గొల్లకుంట పాలాల్లో సర్వే రాళ్లు వేస్తున్న రెవెన్యూ అధికారులు

యలమంచిలి: మండలంలోని పలు గ్రామాల్లో జగన్న భూ సర్వే జోరుగా సాగుతోంది. సోమలింగపాలెం గొల్లకుంట వద్ద శుక్రవారం రీ సర్వే నిర్వహించి, సర్వేరాళ్లు వేశారు. ఈ కార్యక్రమంలో రైతు గోవింద అయ్యలు నాయుడు,రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీయాగం



చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు

రాంబిల్లి: పంచదార్ల పుణ్యక్షేత్రంలో గల కళ్యాణ వినాయకుని సన్నిధిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో చండీయాగం నిర్వహించారు. శనివారం వినాయకుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు .

అచ్చియ్యనాయుడుకు నివాళి



అచ్చియ్యనాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మునగపాక: రైతు సంక్షేమమే ధ్యేయంగా డీసీఎంఎస్ చైర్మన్ స్వర్గీయ అచ్చియ్యనాయుడు ఎంతో కృషి చేశారని అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం అరబుపాలెంలో అచ్చియ్యనాయుడు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల అభ్యున్నతికి అచ్చియ్యనాయుడు ఎంతో కృషి చేశారన్నారు. ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి,గ్రామ పెద్దలు కొయిలాడ ఎర్రయ్యనాయుడు,నాగన్న పాల్గొన్నారు.

బోర్ల ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ ముసిలినాయుడు, ఎంపీటీసీ ఇల్లా శిరీషా

మునగపాక: మండలంలోని కాకరాపల్లిలో రెండు చోట్ల బోర్ల ఏర్పాటుకు శుక్రవారం సర్పంచ్ కొల్లి ముసిలినాయుడు,ఎంపీటీసీ ఇల్లా శిరీషా భూమిపూజ చేశారు. గ్రామంలో రెడ్డిల, శెట్టిబలిజల శ్మశాన వాటికల్లో ఈ బోర్లు ఏర్పాటు చేయనున్నారు. ఉప సర్పంచ్ పెద మంగారెడ్డి, వార్డు సభ్యులు,వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

నేడు మణికంఠ క్షేత్రం వార్షికోత్సవం

రాంబిల్లి : దిమిలిలో మణికంఠ క్షేత్రం ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం లక్ష్మీ గణపతి హోమం, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నసమారాధన కార్యక్రమంతో పాటు పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

అంబేడ్కర్ అందరి వాడు

- ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ఎమ్మెల్యేలు గొల్లబాబూరావు, యు.వి.రమణమూర్తి రాజు



మునగపాక : సంతబయలులో నివాళులర్పిస్తున్న గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్



యలమంచిలి: దిమిలి రోడ్డు కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు



నక్కపల్లి మండలపరిషత్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

పాయకరావుపేట, యలమంచిలి నియోజకవర్గాల్లో పార్టీలు,కులమతాలకు అతీతంగా అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని విగ్రహాలకు ఎమ్మెల్యేలు గొల్లబాబూరావు, యు.వి.రమణమూర్తి రాజు, పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ అందరివాడని, ఆయనను కొన్నికులాలకు, వర్గాలకు పరిమితం చేయవద్దని పలువురు తెలిపారు.

నక్కపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి వాడని, ఆ మహనీయుడిని ఒక వర్గానికే పరిమితం చేయడం తగదని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం, ఎస్సీకాలనీల వద్ద ఉన్న అంబేడ్కర్,మహాత్మాగాంధీ విగ్రహాలకు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతోపాటు అగ్రవర్ణాలవారికి కూడా రాజ్యాంగంలో సరైన హక్కులు కల్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ,ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ఎంపీపీ వెలగా ఈశ్వరరావు,ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ,సర్పంచ్ నేతల రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి యలమంచిలి తాతబాబు,సూరాకాసులగోవిందు, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు,గొర్ల గోవిందు,గంటాతిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. చినదొడ్డిగల్లు, ఉపమాక, కాగిత, సీహెచ్ఎల్‌పురం దేవవరం, గొడిచర్ల, ఉద్దండపురం గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

పాయకరావుపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. దళిత నాయకుడు గారా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాల్గొన్నారు. పలు పార్టీల చెందిన నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహాలకు జెడ్పీటీసీ లంక సూరిబాబు, సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్, బీజేపీ నాయకుడు తోట నగేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, రాయి రమేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, దళిత నాయకులు నెలపర్తి అర్జున్, పల్లా విలియంకేరి, బోడపాటి శ్రీను, వేమగిరి లక్ష్మణ్, వైఎస్సార్ సీపీ పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కొరుప్రోలు, భీమవరం, లింగరాజుపాలెం, వమ్మవరం, గోకులపాడు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లింగరాజుపాలెంలో అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చిన్నారులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.గోకులపాడులో బాలికల కోలాటం పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మత్స్యకారసంఘ జిల్లా అధ్యక్షుడు మాతా గురునాథ్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శ్రీపతిరాజు, అద్దేపల్లి నూకునాయుడు, ఎస్.రాయవరం,పెనుగొల్లు పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి అల్లాడ నాగరాజు, దోసపాత్రుని హనుమంతరావు, సర్పంచ్ పాలపర్తి పాపారావు,మల్లే లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. తంగేడులో వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్.ఎస్. లక్ష్మీనరసింహరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిపారు. మాజీ సర్పంచ్ పి.చిన్న, పి.యర్రాపాత్రుడు, మారుతి గణేష్, శ్రీను పాల్గొన్నారు. రాట్నాలపాలెంలో సర్పంచ్ బి.అనిల్‌కుమార్, ఎంపీటీసీ వి.రాంబాబు, డాక్టర్ రోసీ వినీతాంజలి తదితరులు అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. రాట్నాలపాలెం జంక్షన్‌లో నడింపల్లి నూకరాజు పేదలకు చీరలు పంపిణీ చేశారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, పాములవాకలో మాజీ సర్పంచ్ కిల్లాడ శ్రీనివాసరావు, బి.కె.పల్లిలో ఎంపీటీసీ పెట్ల రాంబాబు నివాళులర్పించారు.

యలమంచిలి: మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు.శుక్రవారం యలమంచిలి పట్టణంలో దిమిలి రోడ్డు కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ కృషి ఫలితంగా భారతదేశంలో దళితులకు అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం లభించిందన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్,మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, వైఎస్సార్‌సీపీ పట్టణఅధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, కౌన్సిలర్లు దూది నర్సింహమూర్తి,పిట్టా సత్తిబాబు,కర్రి శివ,గొర్లె వెంకట్,గంధం శివ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని తురలంగలపాలెం,సోమలింగపాలెం, కొక్కిరాపల్లి, ఏటికొప్పాక, కృష్ణాపురం, జంపపాలెం తదితర గ్రామాల్లో బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు, ఎంపీపీ బోదెపు గోవింద్, సచివాలయ పట్టణ కన్వీనర్ కర్రి శివ పూలమాల వేసి నివాళులర్పించారు. ఏటికొప్పాక గ్రామంలో జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణీ భర్త సేనాపతి రాము ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొక్కిరాపల్లిలో జరిగిన జయంతి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింగరావు, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు కరణం రవి, వార్డు కన్వీనర్ పెదపూడి కుమారి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన నాగులాపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భావి తరాలకు అంబేడ్కర్ జీవితం ఆదర్శం కావాలన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ,సర్పంచ్ జామి చినమ్మలు, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ,ఎంపీటీసీ మళ్ల కాశీసురేష్ తదితరులు పాల్గొన్నారు. మునగపాక సంతబయలు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ బాటలో అందరూ పయనించాలన్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ,పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్, ఎంపీటీసీ సూరిశెట్టి రాము,మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు,అంబేడ్కరిజమ్ పునాది అసోసియేషన్ అధ్యక్షుడు రాజాన బుజ్జిబాబు,దళితనేతలు బీలా లక్ష్మణరావు,అప్పలనాయుడు, ఉత్సవకమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు, పీఎంసీ చైర్మన్ ఆడారి సంతోష్‌కుమార్,వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సూరిశెట్టి కన్నారావు తదితరులు పాల్గొన్నారు. తిమ్మరాజుపేట దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్ఐ మహమ్మద్ ఆలీ పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి,ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ తదితరులు పాల్గొన్నారు.



కోటవురట్ల: తంగేడులో నివాళులర్పిస్తున్న లక్ష్మీ నరసింహరాజు తదితరులు



పాయకరావుపేట : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

రాంబిల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే య యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. రాజుకోడూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శప్రాయమైన రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేడ్కర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), వైఎస్సార్‌సీపీ నాయకులు జి.శ్రీనుబాబు, పి. వెంకటరావు, ఆర్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మండలంలో కొత్తూరు, పెదకలవలాపల్లి, మామిడివాడ, రజాల తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దిమిలిలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొటాపు లక్ష్మి వడ్డికాసులు, సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మల్లవరంలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు పిన్నమరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. దోప్పెర్ల, పూడిమడక, హరిపాలెం తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు జరిగాయి.



రాంబిల్లి: రాజుకోడూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు



కోటవురట్ల: రాట్నాలపాలెంలో నివాళులర్పిస్తున్న డాక్టర్ రోసీ వినీతాంజలి



పాయకరావుపేట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ఎస్.రాయవరంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ లోవ లక్ష్మి, జెడ్పీటీసీ కాకరదేవి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నాగులాపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేరమణమూర్తిరాజు, సుకుమారవర్మ



పాయకరావుపేట: గోపాలపట్నంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న నాయకులు



మునగపాక: అరబుపాలెంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు,ఎంపీటీసీ బుజ్జి

మునగపాక: అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు తెలిపారు. మండలంలో నాగులాపల్లిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోరారు. మునసబుగారి వీధిలోని పలువురు మహిళలు తమకు ఉపాధి పనులు కల్పించడం లేదంటూ రమణమూర్తిరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన ఏపీవో ఎరకయ్యను పిలిపించి సోమవారంలోగా పనులు కల్పించకుంటే సంబంధిత వ్యక్తులను తీసివేయాలని ఆదేశించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ,సర్పంచ్ జామి చినమ్మలు,వైస్ ఎంపీపీ చిందాడ దేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మళ్ల ఉమామహేశ్వరరావు, నాగులాపల్లి ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, మాజీ సర్పంచ్ యల్లపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మండలంలోని గోపాలపట్నంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పన్నీరు పాపారావు, ఎంపీటీసీ కలిదిండి సతీష్ రాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి ఫొటోతో ఉన్న స్టిక్కరును అతికించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ బొలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: ప్రజా రంజక పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అరబుపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు,ఎంపీటీసీ బుజ్జి తెలిపారు. జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో వారు అరబుపాలెంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో కూడిన స్టిక్కర్లను అంటించారు.

జవాబుదారీతనం కోసమే గ్రామసభలు



గొడిచర్ల గ్రామసభలోమాట్లాడుతున్న ఎంపీడీవో



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ గారా ఉష శ్రీ

నక్కపల్లి: గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధిపనులకు సంబంధించి యాక్షన్‌ప్లాన్‌లను ముందే సిద్ధం చేసుకోవాలని నక్కపల్లి ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ సూచించారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన వార్షిక గ్రామసభలు నిర్వహించారు. నక్కపల్లి,గొడిచర్ల, దోసలపాడు ఉద్దండపురం, రేబాక,సీహెచ్‌ఎల్‌పురం, వేంపాడు, నెల్లిపూడి, గునిపూడి, డీఎల్‌పురం తదితర గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో వీరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడాదికి నాలుగు గ్రామసభలు నిర్వహించాల్సి ఉందన్నారు. దీనిలో భాగంగా అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని రెండో గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది చేపట్టినపనులు,జమాఖర్చుల వివరాలు రాబోయే కాలంలో చేపట్టే పనులను గురించి వార్షిక ప్రణాళికలు ఈ సభలో చర్చించారు. సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధిపనుల వివరాలు సభలో చర్చించి సభ ఆమోదం కోరారు. పాలనలో జవాబుదారీ కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈసభల్లో సర్పంచ్‌లు రత్నకుమారి, పొడగట్ల వెంకటేష్, కర్రి రాజబాబు, సాదిరెడ్డి శ్రీను,ఏడిద నూకరత్నం, సురేష్‌వర్మ, బార్గవ్, అల్లుపార్వతి రమణ,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గల పంచాయతీ కార్యాలయాల్లో సభలు నిర్వహించి గ్రామంలో అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. భాగంగా పాయకరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారా ఉష శ్రీ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి జె.చంద్రశేఖర్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి

మునగపాక: అందరి సహకారంతో మునగపాక గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగపాకలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు.ఈ సమావేశంలో గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు,ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ,ఉత్సవకమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు,ఎంపీటీసీ సూరిశెట్టి రాము,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు,ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

విపత్తుల వేళ అగ్నిమాపకశాఖ సేవలు కీలకం

- ఎంపీపీ బోదెపు గోవింద్



అగ్నిమాపక వారోత్సవాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్

యలమంచిలి: ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగ్నిమాపక శాఖ విశేష సేవలందిస్తోందని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో వారోత్సవాల బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రమాదాల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తిని కాపాడే విషయంలో సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి అగ్నిమాపక శాఖ అధికారి రాంబాబు,సిబ్బంది అగ్నిమాపకశాఖ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

గండి పూడ్చివేత

రాంబిల్లి: రజాల వద్ద మేజర్ శారద నదిపై గల తాత్కాలిక కల్వర్టుకు పడిన గండి పూడ్చివేత పనులు పూర్తయ్యాయి. రెండు రోజుల పాటు ఈ పనులు నిర్వహించారు. రాళ్లు, కంకర వేసి గండిని పూడ్చి రాకపోకలను పునరుద్ధరించారు.

భూ రీసర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నాతవరం: భూ రీసర్వే విషయంలో వీఆర్వోలు నిర్లక్ష్యం చేస్తే ఇంటికి పంపించడం ఖాయమని, ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదని నర్సీపట్నం ఆర్డీవో హనుమంత వెంకట జయరాం హెచ్చరించారు. ఆయన శుక్రవారం చమ్మచింత పంచాయతీ శివారు పొట్టినాగన్నదొరపాలెంలో రైతుల సందేహాలపై ఆర్డీవో అవగాహన కల్పించారు. రాళ్లు వేసే భూములు సరిహద్దులను స్వయంగా నడిచి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోటుపాట్లపై రెవెన్యూ సిబ్బందికి వివరించారు. తర్వాత తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. వీఆర్వోల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్‌లో మొదటి విడత కింద 50 రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే చేసి సర్వే రాళ్లను ఏర్పాటు చేశామన్నారు. రెండో విడత కింద 111 రెవెన్యూ గ్రామాల్లో వేస్తున్నామన్నారు, ఇంతవరకు 46పైగా రెవెన్యూ గ్రామాల్లో పూర్తి చేశామన్నారు. రోజూ మూడు మండలాల్లో పర్యటించి సర్వే చేసిన గ్రామాల్లో జిరాయితీ, ప్రభుత్వ భూములు సరిహద్దులో రాళ్లు వేస్తున్నామన్నారు. డివిజనల్ ఇన్‌స్పెక్టరు ఆఫ్ సర్వేయరు వెంకటరమణ, తహసీల్దార్ పి.కనకారావు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, ఉపాధి ఏపీవో చిన్నారావు, సర్వేయరు విజయకుమార్ పాల్గొన్నారు.

వివక్ష లేకుండా సంక్షేమ పాలన

- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం: మండలంలోని 22 గ్రామ సచివాలయాల పరిధి గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

రావికమతంలో మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, హైస్కూల్ కమిటీ చైర్మన్ కొశిరెడ్డి ప్రసాద్, గృహసారథులతో కలిసి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించడమే గాకుండా సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గుడ్డిప, కొత్తకోట, గుమ్మాళ్లపాడు, దొండపూడి, కె.బి.పి అగ్రహారం గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది.